## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆస్మాన్‌గఢ్ డీఈఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.. అలీజా కోట్ల, చాయిస్ హోటల్, బాల్‌సెట్టి ఖేత్, దరాబ్‌జంగ్ లేన్, గురువన్న గల్లీ, ఇరానీ గల్లీ, జోహారు నగర్, పత్తర్‌గట్టీ పరిసర ప్రాంతాలు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు.. ఆదర్శ్‌నగర్, సింగరేణి కాలనీ, ఏపీఏయూ కాలనీ, కరణ్‌బాగ్, కోదండరాం నగర్, న్యూ రాయల్ స్కూల్, జీఏ బ్యాంక్ కాలనీ, త్రివేణి నగర్, వీకే ధాగేనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

నాగోలు: సరూర్‌నగర్ సర్కిల్ ప్రాంతంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో న్యూ నాగోలు భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రయ్య, కార్యదర్శిగా లతీఫ్, కోశాధికారిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా శంకర్, జగన్, సైదులు, సత్యం, సహాయ కార్యదర్శులుగా శ్రీనుగౌడ్, సభ్యులుగా వెంకటేష్, జంగయ్య, వెంకటేష్, అబ్రహం, బాలగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథుగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోకమల్ల చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు.

### వరదనీటి సమస్యను పరిష్కరించండి

ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్‌రెడ్డి



డీఈఈకి సమస్యలు వివరిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

బడంగ్‌పేట్: ఎడతెరిపి వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదకు శాశ్వత పరిష్కారం చూపాలని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి కోరారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ 26,5వ డివిజన్‌లలోని వినాయకహిల్స్-2లోని కాలనీల్లో డీఈఈ వెంకన్న, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీలను పరిశీలించారు. వినాయకహిల్స్ ఉపాధ్యక్షుడు శంకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, శర్మ, భరత్, మురళీధర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మురుగునీటి సమస్యకు పరిష్కారం



పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామకాలనీలో గత కొన్ని రోజులుగా రోడ్డుపై పారుతున్న మురుగునీటి సమస్యకు అధికారులు పరిష్కార చర్యలు చేపట్టారు. ఎస్‌బీఐ బ్యాంక్ నుంచి దిగువకు గతంలో వేసిన పైప్‌లైన్ పరిమాణం చిన్నదిగా ఉండడంతో ఎగువ నుంచి వచ్చిన మురుగునీరు మ్యాన్‌హోల్ నుంచి పైకి ఎగబాకి రోడ్డుపై పారుతూ వచ్చింది. దీంతో బాటసారులకు కలుగుతున్న అసౌకర్యాన్ని గుర్తించిన మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ పాత లైన్ స్థానంలో పెద్ద సైజ్ పైపులను వేయించారు. ఈ పనులను డీఈఈ ఇష్రత్ ఆయేషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రతన్ పర్యవేక్షించారు. పనులు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి మృతి

నాంపల్లి: రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన హైదరాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీహెచ్‌ఈఎల్-రామచంద్రాపురం రైల్వే స్టేషన్ల మధ్యలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఓ గుర్తు తెలియని వృద్ధుడు(60) రైలు పట్టాలు దాటుతుండగా అటుగా వచ్చిన ఓ రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడి ఒంటిపై నీలం రంగు, ఆరెంజ్ రంగు కలిగిన టీ షర్టు, బూడిద రంగు షార్ట్ ధరించి నట్లు పోలీసులు తెలిపారు.

## మురుగుమయం



తరచూ కురుస్తున్న భారీ వర్షాలకు సరూర్‌నగర్, మలక్‌పేట్, సంతోష్‌నగర్‌సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగుతున్నాయి. ఎక్కడ చూసినా బురదమయంగా మారిన రోడ్లపై పేరుకుపోయిన మట్టి దిబ్బలతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోజుల తరబడి మురుగు రోడ్లపై ఏరులై పారుతుండటంతో దుర్వాసన వచ్చి రోగాల బారిన పడుతున్నామని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు.30 ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ వ్యవస్థ పెరిగిన జనాభాకు సరిపోవడం లేదు. వరద నీటి కోసం ప్రత్యేక నాలాను నిర్మిస్తామని చెప్పిన అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

– దిల్‌సుఖ్‌నగర్

## ప్రమాదకరం



ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారుతున్నాయి. గడ్డిఅన్నారం డివిజన్ గౌతంనగర్ కాలనీ స్వర్ణకార వీధిలోని విద్యుత్ స్తంభం వివిధ తీగల బరువుతో ఒకవైపు ఒరిగింది. స్తంభానికి సపోర్టు ఏమీ లేకపోవడంతో ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పాతకాలం నాటి ఇనుప స్తంభాలను మార్చి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

– చైతన్యపురి

## రోడ్లు ఛిద్రం



మూడ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు ఛిద్రమవుతున్నాయి. ప్రధాన రహదారులతో పాటు, అంతర్గత రోడ్లు వరద ప్రవాహాలకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు, బాటసారులు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో వరదలకు కొట్టుకువచ్చిన ఇసుక మేటలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి ఇసుక మేటలను తరలించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షం నీరు నిలుస్తోంది. దీంతో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– వనస్థలిపురం

# విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



మాత్రలను వేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి



నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్

నాగోలు/ఎల్‌బీనగర్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జైపురికాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్య కరమైన అలవాట్లు ఆనందకరమైన బాల్యం కోసం కృషి చేయాలన్నారు. మనకు తెలియకుండానే మన శరీరంలో సూక్ష్మ క్రిములు చేరుతాయని భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునీత, ఉపాధ్యాయులు అనంత రెడ్డి, మేరీ బ్యూల ,గాయత్రి, రాజేశ్వరి, రమాదేవి టీచర్లు పాల్గొన్నారు.

- బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని టీచర్ కాలనీ ఫేజ్-2లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భరద్వాజ్, ఏఎన్‌ఎం శశికల, ఆశవర్కర్ అఖిల, ఉపాధ్యాయులు శివరంజని, రాణి, సంతోష తపాల్గొన్నారు.

**యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో**

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ శాలివాహన నగర్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధసూదన్ రెడ్డి హాజరై విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను వేయించాలన్నారు. డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ.. ఈ నెల 18 తేదీ వరకు మాత్రలు అన్ని ప్రభుత్వ పాఠశాల, కాలేజీలలో అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కనకవల్లి, వైద్య సిబ్బంది విజయ్, స్వరూప రాణి, రేణుక, రిబెకా, సంతోష, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న భాగ్యలక్ష్మి

# కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన



కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న అపార్ట్‌మెంట్‌వాసులు

సైదాబాద్: డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలవాసులతో నిత్యం మమేకం అవుతూ వారి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడి తెలిపారు. సోమవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, ఎస్‌బీహెచ్ బీ కాలనీల్లో కార్పొరేటర్ పర్యటించారు. పీఎస్ పరిధి ప్రాంతం, బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఆదేశించారు. అనంతరం బ్యాంక్ కాలనీలోని సుమధుర అపార్ట్‌మెంట్ పరిసరాలను పరిశీలించి పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం అపార్ట్‌మెంట్‌వాసులు కార్పొరేటర్‌ను సన్మానించారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక




సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ వెంకట్రామ్

**మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్**

పహాడీషరీఫ్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు తావులేకుండా వ్యవహరిస్తున్నామని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ తెలిపారు. సోమవారం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో 271 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. ఇందులో 125 ఇళ్లకు గ్రౌండింగ్ చేశామన్నారు. పలు కారణాలతో 142 మంది నిర్మాణానికి ముందుకు రాలేదని తెలిపారు. కొత్తగా వారి జాబితాను కలెక్టర్‌కు పంపించామన్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

## బైక్ దొంగల రిమాండ్



కడియం హోసన్న నాగేంద్రబాబు

నాగోలు: ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను రిమాండ్‌కు తరలించారు. నాగోలు ఇన్‌స్పెక్టర్ మాక్బూల్ జానీ వివరాల ప్రకారం.. ఏపీలోని గుంటూర్ జిల్లా, మాచర్ల, పెద్ద గోదమ్ములకు చెందిన కడియం హోసన్న (21), అదే ప్రాంతం కంబంపాడుకు చెందిన కలివేల నాగేంద్ర బాబు(23) ఇద్దరు స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి గుంటూర్ జిల్లా పలు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడేవారు. అక్కడ నుంచి నగరానికి వచ్చి బండ్లగూడ ప్రాంతంలో ఉంటున్నారు. జూన్ 11న బండ్లగూడ ఆనంద్‌నగర్‌కు చెందిన భానుచరణ్ పల్సర్ హాస్టల్ ఎదురుగా పార్కింగ్ చేసి వెళ్లాడు. ఉదయం చూసే సరికి పల్సర్ కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాల ఆధారంగా సోమవారం ఉదయం నాగోలు చౌరస్తా వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## నేడు కుంకుమార్చన

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 5 గంటలకు అమ్మవారికి పంచామృత ఫలరసాభిషేకం, 9 గంటలకు సామూహిక కుంకుమార్చన, 11 గంటలకు అమ్మవారి శేషవస్త్రాల వేలం జరుగుతుందన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి



కాలనీ వాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్

వనస్థలిపురం: వర్షాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తిచేసి కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, శ్రీ శ్రీనివాసపురం కాలనీ, వెంకటరమణ కాలనీ, హస్తినాపురం ఈస్ట్ కాలనీలలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం రాజగోపాల్, ఏఈ భవ్య, జీహెచ్‌ఎంసీ ఏఈ విఘ్నేశ్వరి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకు వినతి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు అవసరమన్నారు. రోడ్లు, పార్కు స్థలాలకు ప్రహరీలు, సంక్షేమ సంఘం భవనాలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలన్నారు.

## శ్రీమారుతీనగర్ కాలనీ అధ్యక్షుడిగా సైదులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీమారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం కాలనీ అధ్యక్షుడిగా ఎగిరిశెట్టి సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని నియామకానికి పూర్తి సహకారం అందించిన కాలనీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇతర కార్యవర్గ సభ్యులను త్వరలో ఎన్నుకుంటామని స్పష్టం చేశారు. శ్రీనివాసులు, బాపనయ్య, ప్రవీణ్, వెంకట్రామ్‌రెడ్డి, సంతోష్, పవన్, ప్రసాద్, చుక్కయ్య, నర్సింహ, ఈశ్వర్, శివానంద్, కిషన్, సతీష్, విక్రమ్, వెంకటేశ్, కార్తీక్, శివ, రవి, సత్యనారాయణ, రాజేశ్, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

## కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.37, వంకాయ రూ.23, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.26, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.41, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.20, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.13, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.33, మునగ రూ.23, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.60, క్యాప్సికం రూ.45. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

# ఆట స్థలాలకు ప్రాధాన్యం



కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్‌ఎన్‌డీపీ పనులతో ఎల్‌బీనగర్‌లో వరద ముంపు తప్పిందని, మిగిలిన పనులు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కాలనీలో రూ.60 లక్షలతో నూతంగా చేపట్టిన కమ్యూనిటీహాల్‌ను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వేర్వేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో యువత ఆడుకునేందుకు స్థలం ఉండేలా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఆటస్థలాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్రయాదగిరి పాల్గొన్నారు.

**స్వర్ణకారులను ప్రోత్సహించాలి..**

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ మధురాపురి కాలనీలో నిర్మించిన శ్రీవిరాట్ విశ్వకర్మ స్వర్ణకారుల సముదాయ భవనాన్ని సోమవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న స్వర్ణకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవాని ప్రవీణ్‌కుమార్, రవిచారి, లవకుమార్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా



కార్పొరేటర్‌కు సమస్యలను వివరిస్తున్న కాలనీవాసులు

మన్సూరాబాద్: కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తూ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. వరదల నేపథ్యంలో పెద్ద చెరువు వరదకాలువ, సరస్వతినగర్‌కాలనీలో కార్పొరేటర్ సోమవారం పర్యటించి మాట్లాడారు. కాలువల్లో పేరుకపోయిన వ్యర్థాలతో వరద సాఫీగా పారకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చింతలకుంట దర్గా నుంచి పెద్ద చెరువు వరకు రోడ్డు విస్తరణ చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి, నాంపల్లి రామేశ్వర్, శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, చందులాల్, శంకర్, నరేష్ పాల్గొన్నారు.


# గణేష్ నిమజ్జనాలకు సౌకర్యాలు కల్పించాలి




మాట్లాడుతున్న రావినూతల శశిధర్

చైతన్యపురి: గణేష్ నిమజ్జనలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని భాగ్యనగర్ గణేష ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ అన్నారు. ఉత్సవ సమితి ఎల్‌బీనగర్ కన్వీనర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పీఅండ్‌టీ కాలనీలో గణేష్ మండప నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సరూర్‌నగర్ చెరువులోని వ్యర్థాలను తొలగించాలని మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, రాత్రి సమయంలో నిర్వాహకులు మండపాల వద్దే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, బ్రహ్మాచారి, లక్ష్మిప్రసాద్, అశోక్, సాయి, మధు, కిరణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బలాల



స్థానికులతో మాట్లాడుతున్న బలాలా

మలక్‌పేట: వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆదేశించారు. సోమవారం పంజేషాలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్, కొత్త పనులపై చర్చించారు. అవసరమైన ప్రాంతాలలో కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సయ్యద్ మినాజుద్దీన్, సలాం షాహేద్, డీఈ, ఏడీ, ఏడీవో, ఏఈలు పాల్గొన్నారు.

**లోతట్టు ప్రాంతాల్లో పర్యటన..**

చాదర్‌ఘాట్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాత మలక్‌పేట, అజంపురా డివిజన్లలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పురాతన ఇళ్లు, నాలాపై కట్టిన గోడలు, రేకుల షెడ్లు కూలిపోయాయి. బస్తీల్లోకి వరదనీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే అహ్మద్ బలాల పర్యటించి బాధితులతో మాట్లాడారు. ఎవరూ ఆందోళన చెందవద్దని తామంతా అండగా ఉంటామన్నారు.

## ట్రేడ్ లైసెన్సు తప్పనిసరి

బడంగ్‌పేట్: ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని.. లేదంటే షాపులను సీజ్ చేస్తామని అసిస్టెంట్ కమిషనర్ జాన్ కృపాకర్ హెచ్చరించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా 68వ రోజు సోమవారం కమిషనర్ పి.సరస్వతి ఆదేశాల మేరకు ఆయన దుకాణాల తనిఖీ చేపట్టారు. వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని, పాత లైసెన్సులు రెన్యూవల్ చేయించుకోవాలని చెప్పారు. లైసెన్సులు తీసుకోకుండా క్రయవిక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది ఉన్నారు.